**జరిగిన కథ :** నారాంబ, పేరాంబ.. ఓ మాసం అటూ ఇటుగా మగబిడ్డలనే ప్రసవించారు. కానీ, ధనుర్వాతం కమ్మడంతో పేరాంబ శివసాయుజ్యం పొందింది. అప్పుడే మరో విషాదవార్త. కూతురి మరణవార్త విని.. తల్లి దాయాంబ కూడా గుండె ఆగి మరణించింది. కుప్పకూలిపోయాడు జాయపుడు. ఇక ద్వీపంలో ఉండలేకపోయాడు గణపతిదేవుడు. అనుమకొండకు తిరిగి పయనమయ్యాడు. జాయపుడు కూడా.. కొంతకాలం అనుమకొండలో ఉండి వస్తానని చక్రవర్తి వెంట పల్లకి అధిరోహించాడు.



# జాయ సేనాపతి

54 ధారావాహిక

చారిత్రక కాల్పనిక నవల


మత్తి భానుమూర్తి

99893 71284


రాజనగరిలో గణపతిదేవుని బంధువులు, జ్ఞాతులు.. పది తరాల బంధువులు, వంశీయులు ఎందరో ఉన్నారు. వారందరూ నారాంబను, జాయ పుణ్ని చూడటానికి, కలవడానికి ఎంతో ఉత్సుకత చూపుతున్నారు. దినమూ ఎందరెందరో వస్తున్నారు. నారాంబను చూసి మాట్లాడాక.. అందరూ ఎంతో సంతోషిస్తున్నారు. కారణం.. ఆమె చాలా ఆత్మీయంగా, అమాయకంగా, నిజాయతీగా మాట్లాడుతుంది. ఆమెకు కల్లా కపటం తెలియదు. అదే రాజ ప్రాసాదంలో ఏడేళ్లు ఉన్నా.. ఆమెకు భవంతిలోని ఇతరులతో కనీస పరిచయం కూడా లేదు. ఎన్నడూ అంతఃపురంలోకి ప్రవేశించింది కూడా లేదు. అందువల్ల బందీగా ఉన్నకాలంలో నారాంబకు మహా రాజ్ఞి సోమలదేవితో కూడా కనీస పరి చయం, సాన్నిహిత్యం రెండూ లేవు. సాధారణంగా బందీలు ఎక్కడ ఉన్నా బందీలే! వారికి అందరితో సమాన స్థాయి,పరిచయ భాగ్యాలు కూడా ఉండవు. జాయపుని నాట్య ప్రదర్శ నకు నారాంబ, పేరాంబ హాజరైన రోజున ఎక్కువ మంది చూశారు. అంతేకాదు గుర్తుపెట్టుకున్నారు కూడా! కారణం.. వారి అసాధారణ అందచందాలు.. వినయవిధేయతలు!

'ఎవరూ!? ఎవరూ!?' అని అందరూ ఆ రోజునే గుసగుసగా తెలుసుకున్నారు.

ఆమె రాజప్రాసాదంలోకి, అంతఃపురంలోకి ప్రవేశిం చినప్పుడు రాజనగరి బంధువర్గం ఆమెను ఆదరించడా నికి, సన్నిహితంగా మెలగడానికి కారణం ఇప్పుడామె గణపతిదేవుని భార్య. మరో మహారాణి. ఆ హోదా రాచరికంలో అత్యంత ఉన్నతమైనది. తిరుగులేనిది. అందుకే అందరూ ఆమెతో పరిచయాలు చేసుకుని అన్యోన్యంగా సాగుతున్నారు. ఒక్క పట్టపురాణి